# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం - 4 - నవంబర్ - 2024 : పేజీలు 8


## విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు అందజేత



### రాష్ట్ర మంత్రి సవితమ్మ...

**రొద్దం నవంబర్ 3 మనం న్యూస్ :** రొద్దం మండలం ఆర్.మరువపల్లి వద్ద ఉన్న ఎంజెపిస్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు ,పెన్నులురాష్ట్రమంత్రిసవితమ్మ అంద జేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ నన్ను కలవడానికి వచ్చిన వారు పూలమాలు బొకేలు వద్దని చెప్పగా గతనాలుగునెలల నుండి నన్ను

మిగతా 2లో

## ఈనెల 4వ తేదీన జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యప్రసాద్ జిల్లాకు రాక

✦ కలెక్టరేట్లో జరిగే జిల్లా అభివృద్ధి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు ✦ జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి, నవంబర్ 3 మనంన్యూస్ :** ఈనెల 4 వ తేదీన జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి ఏ.సత్యప్రసాద్ జిల్లా అభివృద్ధి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల నాలుగో తేదీ సోమవారం మంత్రి ఉదయ సమయంలో బెంగళూరు నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి ఉదయం 10 గంటలు పుట్టపర్తికి చేరుకుంటారని, పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామం ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్డీఏ కూటమి నాయకులతో ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కలెక్టరేట్లోనిపి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో, జిల్లాలోని వివిధ శాఖల హెచ్వోడీలతో జిల్లా అభివృద్ధిపై సమీక్ష సమావేశం ఇన్చార్జి మంత్రి పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లాకు సంబంధించిన మంత్రివర్యులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి, నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని ప్రకటనలో జిల్లా కలెక్టర్ తెలిపారు.

## కందేపల్లి బ్రిడ్జిని సందర్శించి పరిశీలించిన అనంత వెంకటరామిరెడ్డి

✦ ప్రభుత్వం వెంటనే వంతెనను నిర్మించాలి ✦ జిల్లా అధ్యక్షులు అనంత,సమన్వయకర్త మెట్టు



రాయదుర్గం నియోజకవర్గం, బొమ్మనహల్ మండలం, కల్లుదేవనహల్లి వంతెనను వైసీపీ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి ఆదివారం సాయంత్రం వేళలో మండల వైసీపీ నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షానికి,వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో కల్లుదేవనహల్లి బ్రిడ్జి పూర్తిగా కొట్టుకు పోయిందన్నారు.

**రాయదుర్గం నవంబర్ 3 మనంన్యూస్ :** కావున ప్రభుత్వం వెంటనే వంతెనకుఅగుఖర్చును ఎస్టిమేషన్ వేయించిరైతులు, ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా వెంటనే వంతెన నిర్మాణాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ బ్రిడ్జి గుండా రెండు నియోజక వర్గాలయిన రాయదుర్గం, ఉరవకొండ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మండల కేంద్రానికి వెళ్లాలంటే రూపనగుడి( కర్ణాటక) కమ్మరచేడు గ్రామాల మీదుగా సుమారు 60 కిలోమీటర్లు మేర దూర ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొందని జిల్లా అధ్యక్షుడు వెంకట రామిరెడ్డి అన్నారు. అనంతరం రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ ఈ బ్రిడ్జ్ కూలిపోవడంతో రైతులు కూలీలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలు కొరకు నాణ్యమైన చికిత్స కొరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి, మెరుగైన వైద్యం కోసం

మిగతా 2లో



# కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబు లక్ష్యం



✦ వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని నాలుగు నెలల్లోనే చేసి చూపాం ✦ త్వరలో పెనుకొండలో మరిన్ని పరిశ్రమలు స్థాపన ✦ ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలి - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ

పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గం లోని 5 మండలాల క్లస్టర్ , యూనిట్, బూత్ ఇంచార్జి ,ఫీల్డ్ అసిస్టెంట్ ,డీలర్ ,మరియు యానిమేటర్ల ,టీడీపీ నాయకులు కార్యకర్తలతో రాష్ట్ర బీసిసంక్షేమ చేనేత మరియు జౌళి శాఖామంత్రి సవితమ్మ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబు లక్ష్యమని, ఇందుకోసం జీవిత బీమాతో కూడిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పార్టీ సభ్యత్వం కేవలం రూ.100 లేనని ఈ సభ్యత్వంపై రూ.5 లక్షల వరకు బీమా సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రమాదవ శాత్తు ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్స్యూరెన్స్ తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10వేలు ఇవ్వనున్నట్లు, ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు.

**పెనుకొండ నవంబర్ 3 మనంన్యూస్ :** తెదేపాసభ్యత్వనమోదునుప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కుటుంబ సభ్యులకు, బంధువులకు సభ్యత్వం చేయించాలని, భవిష్యత్‌లో కార్యకర్తలకు నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా కచ్చితంగా సభ్యత్వ నమోదు తప్పనిసరిగా ఉండాలనిఅదే విదంగా నియోజక వర్గంలో ప్రతి మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు నెలకొల్పనున్నట్లు తెలిపారు. మండల కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు, కియా వంటి పరిశ్రమలు ప్రస్తుతం పెను కొండలో ఉన్నాయని,మహిళలకోసం గార్మెంట్స్ భవిష్యత్తులోపెనుకొండకు రానున్నాయన్నారు. వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని నాలుగు నెలల్లోనే చేసిచూపామనిరాష్ట్రవ్యాప్తంగాఒకపక్క సంక్షేమంతోపాటుఅభివృద్ధిలోకూటమిప్రభుత్వం దూసుకెళ్తోందినిమంత్రితెలియజేశారు.ఈ కార్యక్రమంలోనియోజకవర్గపరిశీలకులు నరసింహారావు నియోజకవర్గంనుండిపెద్దఎత్తునటీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు అందజేత

కలిసేందుకు వచ్చిన వారు నోటు పుస్తకాలు పెన్నులు అందజేయగా...ఆ పుస్తకాలన్నీ మహాత్మ జ్యోతిబాపూలే లోని విద్యార్థులకు అందజేస్తున్నామని రాష్ట్రమంత్రితెలిపారు.నియోజకవర్గపరిశీలకులునరసింహారావుమండల టిడిపి నాయకులుకార్యకర్తలుపాఠశాలఉపాధ్యాయసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## కందేపల్లి బ్రిడ్జిని సందర్శించి పరిశీలించిన అనంత వెంకటరామిరెడ్డి

బళ్ళారి ( కర్ణాటక)కు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కావున ప్రభుత్వం వెంటనే స్పందించి చొరవ చూపి వంతెనను నిర్మించి ప్రయా ణికులు ఇబ్బందులు పడకుండా రోడ్డు వేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి , కనేకల్ మండలం మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి,వైసీపీ నాయకులు లోకేష్ , ఆలేరు కాంతారెడ్డి,బొమ్మనహాల్ మండల కన్వీనర్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ రమేష్, వైసిపి సీనియర్ నాయకులు రాజకుమార్, సర్పంచులు పరమేష్,వన్నూరు స్వామి, కోటేశ్వర్ రెడ్డి,కె.రామకృష్ణ, నుంకేష్, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంటిఎస్ ఉపాధ్యాయులను రెగ్యులరైజేషన్ చేసి పెన్షన్‌ను అందించండి

### ఎమ్మెల్యే కు వినతి



**రాయదుర్గం నవంబర్ 3 మనంన్యూస్ :** 1998 ఎంటిఎస్ ఉపాధ్యాయులను రెగ్యులరైజేషన్ చేసి పెన్షన్ ను అందించాలని ఎమ్మెల్యేకు వినతి. పట్టణంలోని ఆయన నివాసంలో ఆదివారం ఎంటిఎస్ ఉపాధ్యాయులు,పట్టణ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పి. పురుషోత్తం, పి.ఉస్మాన్ ఆధ్వర్యంలోఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేసినట్టు వారు తెలిపారు.ఈ సందర్భంగా రాయదుర్గం నియోజక వర్గం 1998 ఎం టి ఎస్ ఉపాధ్యాయులను రెగ్యులరైజేషన్ చేసి పెన్షన్ అందించాలని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నట్టు వారు తెలిపారు. 1998 డీఎస్సీలో ఉత్తీర్ణులైనప్పటికీ ఉద్యోగ అవకాశం రాలేదన్నారు. 2023 ఏప్రిల్ నెలలో ఎంటిఎస్ ఉపాధ్యాయులుగా నియమించారు. ఈ మేరకు మేము సుమారు 25 సంవత్సరాలు నష్టపోయాము. కావున రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలని కోరినట్టు వారు తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రస్తుతం జరిగే శాసనసభ సమావేశాల్లో ఈ అంశంపై మాట్లాడి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు వారు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఎంటిఎస్ ఉపాధ్యాయులు ఎం.శర్మ సాహెబ్,ఎస్.యూనస్,బి. సాయిరాం, పి. ఇబ్రహీం,పి. రమేష్, చంద్రశేఖర్, కె. ఈశ్వర్ రెడ్డి,గాదిలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఏమప్పా సుధీర్...ఇవేమి విధులు!?




- అక్కడ సీనియర్ అసిస్టెంట్ ఇక్కడ దేవాలయంలో కార్యనిర్వాహణ అధికారి (మేనేజర్)
- అక్రమ వసూళ్ల కోసం వక్ర ద్వారాలు
- కన్నీరు పెట్టుకుంటున్న పేదబ్రాహ్మణ పంచాంగ పండితులు
- చోద్యం చూస్తున్న దేవాదాయ శాఖ ముఖ్య అధికారులు
- ప్రభుత్వ ఉద్యోగికీ కార్య నిర్వహణ అధికారి పగ్గాలు ఇచ్చిన శృంగేరి శారదపీఠం
- ఇది పాతూరు దత్తాత్రేయ స్వామి దేవాలయంలో చోటుచేసుకుంటున్న ఉదాంతం

**అనంతపురం, అక్టోబర్ 30 మనం న్యూస్ :** చేసే పని చేస్తే చాలు. ప్రభుత్వం నుండి తీసుకుంటున్న జీతానికి గౌరవం దక్కుతుంది. అనంత నగరంలోని సాయి నగర్ ఫస్ట్ క్రాస్ ఇరిగేషన్ ఐబి డివిజన్లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అప్పా సుదీర్. ప్రభుత్వానికి తెలియకుండా మేనేజర్ గా మరోచోట ద్విపాత్ర విధులు నిర్వహిస్తున్నారని తెలిసింది. అక్కడ ఈయన విధులు ఏ స్థాయిలో ఉన్నాయంటే అన్నీ తానై మేనేజర్ అని ఆ దేవాలయంలో తాను చెప్పిందే వేదమని, తాను ఆశించినంత ఆ దేవాలయంలోని పంచాంగ పండితులు ఇవ్వాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారట. ఆయన అక్రమసూళ్లను ప్రశ్నించేవారు ఇక్కడ ఎవరూ ఉండకూడదని హెచ్చరికలు కూడా జారీ చేస్తున్నారని తెలిసింది. ఇదే విషయంపై కొందరు స్థానిక పేద బ్రాహ్మణ పంచాంగ పండితులు కన్నీరు మున్నీరుగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కి, రాష్ట్ర ఆర్థిక మంత్రికి, జిల్లా కలెక్టర్ కి, ఎండోమెంట్ సహాయ కమిషనర్ కీ వివరించారని తెలిసింది.

**ఏమప్పా సుధీర్ ఇవేమి విధులు ?** ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఒక ప్రభుత్వ ఉద్యోగి ఒకచోట విధులు నిర్వహిస్తూ మరోచోట కీలకమైన విధులు పేరుమీద నిర్వహించకూడదన్న నిబంధన ఉంది. అది పైసా ఆశించకుండా సేవ పరంగా అయితే అందరూ మెచ్చుతారు. అదే సేవ్ ( అక్రమ సంపాదన కోసం తలమాసిన పనులు ) ఈ అప్పా సుదీర్ ఒక ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి, పాత ఊరు దత్తాత్రేయ స్వామి దేవాలయంలో మేనేజర్‌గా ప్రభుత్వానికి తెలియకుండా అనధికారిక విధులు వెలగబెడుతూ ఎన్నో డిమాండ్లతో కూడిన అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని సమాచారం. అందులో మనం న్యూస్ దృష్టికి వచ్చిన సమాచారం ప్రకారం గుడికి ఆదాయాన్ని చూపించాలి అంటూ భక్తులు వచ్చినట్లుగా టికెట్ కట్టించాలని, ఆ దేవాలయ ప్రాంతంలో పంచాంగం చెప్పుకుని జీవనం సాగించేవారు ప్రతి నెల 3500 రూపాయలు చెల్లించాల్సిందనే కొత్త రకం నిబంధనలు 2015 సంవత్సరం నుండి పెట్టారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలా లక్షలాది రూపాయలు వీరు గుడికి చెల్లించుచున్నా కూడా చెల్లించుచున్నా కూడా లెక్కచారములు తెలుపడు గట్టిగా ఎవరైనా ప్రశ్నించినచో వారిని పంచాంగం పంచాంగం చెప్పకుండా గుడిలో నుండి బయటకు పంపుతానని ప్రదర్శించుచున్నారు నియంతల వ్యవహరిస్తున్నాడు. ఈ మధ్యనే ఒక పంచాంగం చెప్పుకొనే పేద బ్రాహ్మణుడిని లక్షల రూపాయలు గుడికి ఆదాయం చూపించినా, ఏ తప్పు చేయకున్నా నుండి బయటకు పంపించడం జరిగింది.పాతూరు లోని దత్తాత్రేయ దేవాలయం చాలా ప్రసిద్ధి చెందిన పురాతన దేవాలయం ఈ దేవాలయానికి జిల్లా నలుమూలల నుండి ఎందరో భక్తులు పంచాంగం చెప్పించుకునేందుకు వస్తూ ఉంటారు దీన్నే అదునుగా చేసుకున్న ఆ మేనేజర్ ఎలాగైనా పంచాంగం చెప్పుకునే వేద పండితుల నుండి డబ్బు సంపాదించుకోవాలనే వక్ర ఆలోచనతో ఇలా కొత్తరకం నిబంధనలు తెరపైకి తెచ్చారని తెలిసింది. ఇది ఇలా ఉంటే ఆలయ అర్చకుడు మేనేజర్ వద్ద ఉన్న ఆర్థిక లోపాయికారి ఒప్పందం కారణంగా దేవాలయం పరువు ప్రతిష్టలు దిగజారుతున్నాయని మరికొందరు స్థానికులు భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఈ కథనానికి సంబంధించి మరింత సమాచారం అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అసలు ఆ దేవాలయంలో ఏం జరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగి అయిన దేవాలయంలోని ఈ మేనేజర్ ప్రధాన అర్చకునితో కలిసి చేసిన ఆ పనులు ఏంటి అన్నది మరో కథనంలో తెలియజేస్తాము.



## పంచాయితీ అభివృద్ధి ధ్యేయంగా ఎంఎల్ఏ పనిచేస్తావుంటే ?

- మా పని మా ఆదాయమే ద్యేయంగా అక్రమంగా దుకాణులు నిర్వహిస్తున్నారు?
- తిసివేసిన చోటా ఎవ్వరైనా నిర్వహించిన కఠిన చర్యలు తప్పవు ఇఓ గోపాల్



**పామిడి నవంబర్ 03 మనంన్యూస్ :** స్థానిక పంచాయితీ పరిధిలో బీసీసీ రొడ్డును గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్య దారినీ ట్రాఫిక్ కష్టాల నుండి ప్రజలకు విముక్తి కలగచేయాలనే ఉద్దేశంతో మంచిగా ఎప్పుడు ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో రోడ్డు విస్తరణ పనులు చేయడం జరుగుతోందిఅలాంటిపట్టన పంచాయితీ అభివృద్ధి చేస్తున్నఎన్నోదుకాణాలను పడగొట్టి ఇంత చేస్తుంటే ప్రజలు మాత్రం మా ఆదాయం మా పని ఎవ్వరూ ఏమినాశనం ఐపోతే మాకెం దుకు అన్నా విధంగా ప్రజలు వ్యవహరిస్తున్నారు .అలాంటి ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేయాలనే దృక్పథంతో వచ్చిన ఎంఎల్ఏ జయరామ్ ఆదేశాల మేరకే గోపాల్ కఠినంగా వ్యవహరిస్తున్నారు .ఐతే అదేమీ వారి ఇంటికి వారి బంధువుల ఇంటికి ఆదాయం వచ్చేది కాదుకదాఆయనచేస్తున్నదిఅందరు అక్ర మంగా రోడ్డును ఆక్రమించిన వారి మిద కొరడా జూలూ పిస్తున్నాడుఅనిచాలమందిప్రజలు మెచ్చు కుంటున్నారు.ఇంకొంతమందిఇప్పటివరకు ఎంతో మంది తుతూమంత్రంగా సర్వేలు జరిగాయి కానీ ఇలాంటి ప్రజలనుదృష్టిలోఉంచుకొనితగినచర్యలు తీసుకున్న ఎంఎల్ఏ. ఇఓ ఎవ్వరూ లేరని విపోతున్నారు.

## కనకదాసు జయంతి నిర్వహణపై రాష్ట్ర కురువ సంఘం నాయకులతో చర్చ...

### రాష్ట్ర మంత్రి సవితమ్మ



**పెనుగొండ నవంబర్ 03 మనం న్యూస్ :** పెనుకొండలోని ఆదివారం మంత్రి క్యాంపు కార్యాల యంలో కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస జయంతిని ఈ నెల 18వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రంలో అధికారికంగా నిర్వహణ కోసం రాష్ట్ర కురుబ సంఘం నాయకులతో కురుబ కులస్తులతో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సవితమ్మను రాష్ట్ర కురువ సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి, కురుబల సాంప్రదాయ ప్రకారం సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కురుబకుల సోదరులు పాల్గొన్నారు.



# త్వరలో నూతన పెన్షన్ల పంపిణీ

– రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత – రొద్దంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు భూమి పూజలో పాల్గొన్న మంత్రి

– ఎన్టీఆర్‌తోనే బడుగులకు రాజ్యాధికారం..మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు



**రొద్దం నవంబర్ 03 మనంన్యూస్ :** త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత తెలిపారు. నియోజక వర్గంలో ప్రతి మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు నెలకొల్పనున్నట్లు తెలిపారు. మండల కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆదివారం రొద్దం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజా కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా పేద, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కలుగలేదన్నారు. అటువంటి సమయంలో అన్న ఎన్టీ రామారావు... తెలుగుదేశ పార్టీని స్థాపించి, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. సర్పంచులుగా, జెడ్పీటీసీలుగా, జెడ్పీ చైర్మన్లగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, మంత్రులుగా ఎన్టీఆర్ అవకాశమి చ్చారన్నారు. పూల వ్యాపారం చేసుకునే తన తండ్రి రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి, మంత్రిని చేసిన ఘనత ఎన్టీఆర్‌కేదక్కుతుందన్నారు. బడుగుల బాంధవుడైన అన్నఎన్టీఆర్ విగ్రహానికి భూమి పూజా కార్యక్రమంలో పాల్గొనడంతో తన జన్మధన్యమైంద న్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు కూడా బడుగు, బలహీన వర్గాలకు చెందిన తనలాంటి వారెందరికో రాజకీయ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బడుగుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిన యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ అని, ఆయన విగ్రహాలను నియోజక వర్గ వ్యాప్తంగా మండల, పంచాయతీ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. టీడీపీ పార్టీ కార్యాలయాలను కూడా మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. త్వరలో నూతన పింఛన్లు మంజూరు.. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు. ఉచిత ఇసుక, మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్ల పథకాలను సీఎం చంద్రబాబునాయుడు ఇప్పటికే శ్రీకారం చుట్టార న్నారు. వృద్ధులకు, వితంతవులకు రూ.4 వేలకు, దివ్యాంగులకురూ.6వేలకు పెన్షన్లు పెంచారన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన నిమిత్తం మెగా డీఎస్సీ నిర్వహణకు సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారన్నారు. రూ.860 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్ అండ్ బి రోడ్లపై గుంతలను పూడ్చే కార్యక్రమానికి శనివారం నుంచి చేపట్టామన్నారు. రూ.25 కోట్లకుపైగా నిధులతో నియోజక వర్గ వ్యాప్తంగా గ్రామాల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీలు నిర్మిస్తున్నా మన్నారు. రొద్దం మండలంలో ఎంజేపీ స్కూల్ ను రూ.22.50 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. 2014-19 టీడీపీ ప్రభుత్వ హయాంలో రొద్దం మండల ఎంజేపీ స్కూల్ అప్పటి ఎమ్మెల్యే పార్థసారథి అనుమతులు,నిధులు తీసుకొచ్చారన్నారు. తరవాత వచ్చిన జగన్ పట్టించుకోకపోవడంతో, ఆ నిర్మాణం నిలిచిపోయిందన్నారు. ఇదే విషయం సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆయననిధులు మంజూరు చేశారని కొనియాడారు. ను గత ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరస్తూ సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. త్వరలోరాష్ట్ర వ్యాప్తంగా నూతన పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అర్హులందరికీపెన్షన్లు అందజేస్తామని వెల్లడిం చారు. మీ నమ్మకాన్ని పెంచేలా పని చేస్తా...టీడీపీ సభ్యత్వ నమోదులో జిల్లాలోపెను కొండనియోజకవర్గాన్ని ముందుంజలో ఉండేట్లు కార్యాకర్తలం దరూ ముందుకు రావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగాటీడీపీఅధినాయకత్వం పనిచేస్తోందన్నారు. రూ.100ల సభ్యత్వానికి రూ.5 లక్షల ప్రమాద బీమా ఇచ్చేలా మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకున్నారన్నారు. రొద్దమంటేనే... టీడీపీఅని... టీడీపీఅంటేరొద్దమనిఅన్నారు. గత ఎన్నిల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిపించిన పెనుకొండ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని మంత్రి సవిత తెలిపారు. ఈకార్యక్రమంలోనియోజకవర్గ పరిశీల కులు నరసింహారావు కూటమి , నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# రోడ్ల గుంతలు పూడ్చడం కోసం కోటి 50 లక్షలు



**సింగనమల నవంబర్ 3 మనంన్యూస్ :** ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుత్తా ఆదినారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా నవంబర్ 2 నుంచి ఎస్ కోట విజయనగరం రోడ్డు పనులు ప్రారంభించారు రోడ్లు బాగు కొరకు 826 కోట్లు కేటాయింపు పై సంతోషం వ్యక్తం చేశారు ప్రతి జిల్లాలోనూ ప్రతి నియోజకవర్గంలోనూ సమాంతరంగా రోడ్డు రిపేరు పనులు జరిగే విధంగా కార్యనిర్వహాలు చేపట్టారన్నారు. అలానే సింగనమల నియోజకవర్గం కు కోటి యాభై లక్షల రూపాయలు కేటాయింపు పై ఈరోజుసింగనమల మండలం మరువకొమ్మ వద్ద గుంతలు లేని రోడ్ల సాధన ప్రభుత్వం ముందడుగు కార్యక్రమం కు భూమి పూజ నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి దశగా నడిపిస్తున్న చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలుతెలిపారు. అలానే ఈరోజు సింగనమల నియోజకవర్గంలో ఆరు మండలాలకు మొత్తం కలిపి కోటి 50 లక్షలు మంజూరు చేయడం ఎంతో ఆనందం అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ బి సురేష్‌నాయక్‌ఆర్‌అండ్‌బి ఏ ఈ లక్ష్మి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జి ఆదినారాయణ సీనియర్ నాయకులు మారుతి నాయుడు సి వెంకటేష్ మాసూల్ చంద్రమోహన్ రంగారెడ్డి రాఘవరెడ్డి బోయ సత్యనారాయణ బండి వెంకటనారాయణ నాగలింగం ముంతా వెంకటేష్ కాయల అనిల్ కుమార్ శివపురం ఎర్రి స్వామి మొండి పోగుల ఎర్రి స్వామి చలమయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# నాడ ప్రభు కెంపేగౌడ విగ్రహ ఏర్పాటుకు రూ లక్ష విరాళం

– మడకశిర కుంచిటిగర సంఘం అధ్యక్షులు అనంతరాజు



**అమరాపురం, నవంబర్ 02,మనంన్యూస్:** మండలకేంద్రమైన అమరాపురంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న నాడ ప్రభు కెంపేగౌడ విగ్రహంనకు తనవంతు సహాయంగా మడకశిర నియోజకవర్గం కుంచిటిగర సంఘం అధ్యక్షులు, రొళ్ల జడ్పీటీసీ బి. అనంతరాజు రూ లక్ష విరాళం ప్రకటించారు. విగ్రహం ఏర్పాటుకు ఆదివారం జరిగిన భూమి పూజలో పాల్గొని పూజ చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అమరాపురంలో ఏర్పాటు చేయనున్న కుంచిటివక్కలిగల ఆరాధ్య దైవమైన కెంపేగౌడ విగ్రహం అన్ని హంగులతో, భారీ ఎత్తున ఏర్పాటుకు మనమందరం ఐక్యమత్యంతో కలసికట్టుగా కనివిని ఎరుగని రీతిలో పండుగ వాతావరణంలో ప్రారంబించు కుందామన్నారు. ఈ కార్యక్రమంలో వక్కలిగ సంఘం సీనియర్ నాయకుడు బసవనపల్లి ఉగ్రప్ప,అమరాపురం కుంచిటివక్కలిగ సేవా సమితి నాయకులు, కెంపేగౌడ యువక సంఘం నిర్వాహకులు వక్కలిగ సోదరులు పాల్గొన్నారు.

# వైసిపి కార్యకర్తను పరామర్శ

మాజీ మంత్రిమాలగుండ్ల శంకరనారాయణ



**గోరంట్ల నవంబర్ 03 మనంన్యూస్ :** గోరంట్ల మండలం మందలపల్లి పంచాయతీ ఖాజాపురం గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్త సురేష్ యాదవ్, కుమారుడు హేమంత్ కుమార్ ఆరోగ్యరీత్యా ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ ఖాజాపురం గ్రామానికి వెళ్లి సురేష్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు. తధనంతరం గోరంట్లపట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు,వార్డు మెంబర్ కోట్లో రంగారెడ్డి పిలుపుమేరకు వారి సగృహంలో తేనేటి విందుకు హాజరయ్యారు.



# హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు ప్రారంభం

– తొలి ఆదివారం విశేష ప్రత్యేక పూజలు



**అమరాపురం, నవంబర్ 03,మనంన్యూస్:** అతిపురాతనమైననొళంబ రాజులు పాలించిన, ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన అమరాపురం మండలం, హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాస పూజలు ఘనంగాప్రారంభమయ్యాయి. తొలి ఆదివారం స్వామివారికిపంచామృతభిషేకం, రుద్రభిషేకం, తదితర అభిషేకములు జరిపి విశేష ప్రత్యేక అలంకరణచేసి మహా మంగళ హారతి, తీర్థప్రసాదంవినియోగించినట్లు ఆలయప్రధాన అర్చకులు శివకుమార్, సిద్దలిం గేశ్వర, రవి కుమార్ స్వాములు తెలిపారు. స్వామి దర్శనం కు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ నూతన చైర్మన్ కరేగౌడ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. తొలి ఆదివారంస్వామి వారి దర్శనం కోసం భక్తులు భారీ ఎత్తున తరవచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,కర్నాటక, తమిళనాడు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# రహదారి సమస్యలు తీర్చిన ఎమ్మెల్యే

**సింగనమల నవంబర్ 2 మనంన్యూస్ :** సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు సింగనమల నుండి తరిమెల వరకు ఆర్‌అండ్‌బిరోడ్డుమరమ్మత్తులుచేపట్టడానికి 18 లక్షల రూపాయలు మంజూరు చేయిచిన సింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ అదే విధంగా సింగనమల ప్రధాన రహదారి రోడ్డు లోని దర్గా దగ్గర ఉన్న కలవర్టును మంజూరు చేయించడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన దర్గా దగ్గర ఉన్న అతి త్వరలో కలవర్టును పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం శుభ సూచకం ఎన్నో సంవత్సరాలనుండి మరమత్తులకు నోచుకోని రోడ్డును బాగు చేయించిన ఘనత ఎమ్మెల్యే బండారు శ్రావణి దక్కిందన్నారు సింగనమల నియోజకవర్గం శాసన సభ్యురాలు బండారు శ్రావణి కి సీనియర్ నాయకులు సి వెంకటేష్ మాసుల్ చంద్రమోహన్ బండి వెంకటనారాయణ ముంతా వెంకటేష్ సింగనమల గ్రామ ప్రజలు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## నిడగల్లు క్షేత్రంలో కార్తీక మాసం పూజలు ప్రారంభం



**అమరాపురం, నవంబర్ 03,మనంన్యూస్:** అతిపురాతనమైన నిడగల్లు క్షేత్రం కొండలో వెలసినశ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కార్తీక మాసం పూజలు ప్రారంభించినట్లు ఆలయప్రధానఅర్చకులుహరీష్ స్వామి తెలిపారు. ఉదయం వివిధ అభిషేకములు జరిపి, ప్రత్యేకఅలంకరణ చేసి మహామంగళ హారతి, తీర్థప్రసాదంవినియోగించారు. ఈ కార్యక్రమంలోబెంగళూరు,తుమకూరు, పావగడ ,చళ్ళకెర, అమరాపురం తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు, యాత్రికులు పాల్గొన్నారు.

## ఆశ్రమం విద్యార్థులకు నిత్యవసర వస్తువులు పంపిణీ




**అనంతపురం నవంబర్ 3 మనం న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో స్థానిక కోవూరు నగర్‌లోని ఎయిమ్ ఫర్ సేవ బాలుర ఛాత్రాలయంలో ట్రస్ట్ సభ్యులు కీర్తిశేషులు రఘునాథ్ వర్ధంతిని పురస్కరించుకొనివారి జ్ఞాపకార్థం ఆశ్రమంలో ఉన్న విద్యార్థులకు ఏడు రకాల నిత్యవసర వస్తువులు, విద్యా సామాగ్రి, బియ్యం ప్యాకెట్టు అందజేశారు. ఈ కార్యక్రమానికి సౌదామణి, వారి కుటుంబ సభ్యులు సహకరించారన్నారు. అలాగే ఆశ్రమం నిర్వాహకులు చక్రపాణి సమక్షంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి తెలిపారు. ఇక్కడ 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉన్నారు. కార్యక్రమంలోశ్రీమతిసౌదామణి,చక్రపాణి,విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలకు నూతన గృహప్రవేశంకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ఈరన్న



**అగళి, నవంబర్ 03,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గంలోని వివిధ వర్గాలకు చెందిన నాయకుల కుమార్తెలు, కుమారుల పలు వివాహ వేడుకలు, అమరాపురం మండలం చిట్నడుకు గ్రామంలో ఆదివారం జరిగిన నూతన గృహప్రవేశం కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.వధువరులను కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.శ్రీ సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొని పూజలు జరిపించారు.తమ ఆహ్వానం మన్నించి వివాహ వేడుకలకు హాజరైన ఈరన్నతో పాటు నాయకులకు శాలువాకప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈరన్న తనయుడు డాక్టర్ సునీల్ కుమార్,టిడిపి జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్రనరసింహ,మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రకాష్,తాలూకా రైతు అధ్యక్షుడు రాజ్ గోపాల్, టిడిపి యువ నాయకులు పత్తికుంట నరేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అమరాపురంలో నాడప్రభు కెంపేగౌడ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

### – కుంచిటివక్కలిగల ఐక్యత వర్ధిల్లాలి – కర్నాటక రాష్ట్ర కుంచిటివక్కలిగ సంఘం డైరెక్టర్ పిజె రాజు



**అమరాపురం, నవంబర్ 03,మనంన్యూస్:** మండలకేంద్రమైన అమరాపురంలో కుంచిట వక్కలిగల ఆరాధ్యదైవమైన నాడప్రభు కెంపేగౌడ విగ్రహ ప్రతిష్టాపనకు ఆదివారం భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కర్నాటక రాష్ట్ర కుంచిటివక్కలిగ సంఘం డైరెక్టర్, బిబిఎంపి పిజె రాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటివక్కలిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బి. నళిని, రాష్ట్ర కుంచిటివక్కలిగ సాధికారత సమితి కన్వీనర్ విఎం పాండురంగ ప్ప తదితరులు హాజరయ్యారు.వీరితో పాటు అమరాపురం, గుడిబండ, మండలాలకు చెందిన కుంచిటి వక్కలిగా సంఘం నాయకులు స్థానిక కుంచిట వక్కలిగ సమితి, కెంపేగౌడ యువక సంఘం నాయకులు, వక్కలిగ సోదరసోదరీ మణులు యువకులు భారీ ఎత్తున కలసి నూతన విగ్రహ ప్రతిష్టాపనకు ప్రత్యేక పూజలు జరిపి,వేద మంత్రాలతో శంకు స్థాపన చేపట్టారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో బిబిఎంపి రాజు మాట్లాడుతూ మండల కేంద్రమైన అమరాపురంలో నాడ ప్రభు కెంపేగౌడ విగ్రహం స్థాపనకు భూమి పూజ చేయడం మంచి శుభపరిణామమన్నారు. మడకశిర నియోజక వర్గంలో అత్యధిక శాతం జనాభా ఉండటం, వాటిలో అమరాపురం మండలంలోనే అధిక శాతం కుంచిటివక్కలిగ జనాభా ఉండటం మనందరి అదృష్టమన్నారు. వక్కలిగల ఐక్యత వర్ధిల్లాలి అన్న నినాదంతో మనమందరం కలసి సమన్వయంతో రాజకీయ పార్టీలకు అతీతంగా అమరాపురంలో నూతనంగా స్థాపించనున్న నాడ ప్రభు కెంపేగౌడ విగ్రహం అన్ని హంగులతో ఆదర్శంగా ఏర్పాటు చేసుకుందామని ఆయన పిలుపుంచ్చారు. తన వంతు బాధ్యతగా రూ లక్ష విరాళం ప్రకటించారు. అదేవిదంగా రాష్ట్ర కుంచిటివక్కలిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బి. నళిని రూ 25వేలు, రాష్ట్ర కుంచిటి వక్కలిగ సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప రూ 25వేలు, గుడిబండ మండలం కుంబరనాగేపల్లి గ్రామానికి చెందిన కెవెన్ పల్లి సురేష్ రూ 50వేలు విరాళంప్రకటించారు.దాతలకుస్థానిక కుంచిటి వక్కలిగ సేవాసమితి, కెంపేగౌడ యువక, మహిళా సంఘం, వక్కలిగా సోదరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర కుంచిటిగర సంఘం గౌరవ అధ్యక్షులు ఎన్ఆర్ హనుమంతరాయప్ప,మాజీగౌరవఅధ్యక్షులు హలుకూరు కాంతారాజు,జిల్లా కుంచి టివక్కలిగా అధ్యక్షుడు బిఎల్ఆర్ బ్రిక్స్ యజమాని వీరక్యాతరాయ,మాజీ సర్పంచ్ ఎచ్. విశ్వేశ్వర, మాజీ ఎంపిపిలు కృష్ణమూర్తి, శ్రీమతి మీ నాక్షిరామిరెడ్డి, తదితరులు, మండలంలోని కుంచిటి వక్కలిగ సోదరసోదరీ మణులు, యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# పైపల్లి యువకుడు కర్ణాటకలో మృతి



**పుట్టపర్తి నవంబర్ 03 మనంన్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని పైపల్లి గ్రామానికి చెందిన అభిషేక్ 20 కర్ణాటక లోని చిక్బల్లాపూర్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో శనివారం రాత్రి మృతి చెందాడు. వివరాలు పరిశీలించగా పైపల్లి గ్రామానికి చెందిన బాల ఏటన్న కుటుంబం గత 8 సంవత్సరాల క్రితం ఉపాధి కోసం బెంగళూరుకు వెళ్లి అక్కడే స్థిరపడింది. గత 20 రోజుల క్రితం కొత్త బండిని తీసుకున్న అభిషేక్ తన బావమరిది తోకలిసి బెంగళూరు నుండి సొంతూరు పైపల్లి గ్రామానికి దీపావళి పండుగ జరుపుకోవడానికి వస్తున్న తరుణంలో, చిక్బల్లాపూర్ సమీపంలోకి రాగానే స్కూటీ అదుపుతప్పి పక్కనున్న డివైడర్ కు ఢీకొట్టడంతో స్కూటీ నడుపుతున్న అభిషేక్ అక్కడికక్కడే మృతి చెందాడు వెనుక వైపు ఉన్న తన బావమరిది గాయాలతో బయటపడినట్టు తెలిసింది. ఉపాధి కోసం వెళ్లి మృత్యువాత పడిన కుమా రుని చూసి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. యువకుని మృతదేహాన్ని ఆదివారం పైపల్లి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

## రైతులు జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలపండి: తహసిల్దార్ షర్మిల



**బెలుగుప్ప నవంబర్ 3 మనం న్యూస్:** సాగునీటి సంఘాల రైతుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని బెలుగుప్ప తాసిల్దార్ షర్మిల పేర్కొన్నారు. మండల పరిధిలోని శ్రీరంగాపురం, శీర్పీ గంగవరం గ్రామాల్లో చిన్న నీటి పారుదల చెరువుల కింద ఉన్న సాగునీటి సంఘాలలో రైతుల జాబితా లపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సచివాలయంలో గాని, మండల తహసిల్దార్ కార్యాలయంలో గాని రైతులు తెలియజేయాలని తహ సిల్దార్ షర్మిల తెలిపారు ఈ మూడు గ్రామాల్లోని చెరువు కింద ఉన్న సర్వే నంబర్ లోని రైతులు జాబితాను ఆయా గ్రామ సచివాలయంలో బోర్డులో వేయడం జరిగిందని ఏమన్నా సమస్యలు ఉన్నా, ఆయకట్టు లో ఉన్న సర్వే నంబర్లు గల రైతులు తమ భూములు అమ్మకాలుగాని, కొనడం జరిగి ఉన్న రైతులు జాబితాలో తమ పేర్లను నమోదుకు రెవిన్యూ అధికారులుకు తెలుపవలెననితహసిల్దార్ తెలిపారు, మూడు గ్రామాల రైతులు సాగునీటి సంఘాల జాబితాల పై అభ్యంతరాలు ఏమైనా ఉంటే తహసిల్దార్ కు తెలిపాలని ఈ అవకాశాన్ని ఆయకట్టు సాగు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు

# కార్తీక మాసంలో అచ్యుతాష్టకం పఠనం ఎంతో శుభదాయకం

### – ఆచరిస్తే అంతా మంచి జరుగుతుంది ఇది సత్యం

**మడకశిర, నవంబర్ 03,మనంన్యూస్:** 1) అచ్యుతం కేశవం రామ నారాయణం, అచ్యుతం కేశవం రామ నారాయణం,కృష్ణ దామోదరం వాసు దేవం హరింబీశ్రీధరం మాధవం గోపికా వల్లభం,జానకీ నాయకం రామ చంద్రం భజే. 2) అచ్యుతం కేశవం సత్యభామాధవం,మాధవం శ్రీధరం రాధికారాధితమ్ ఇందిరా మందిరం చేతసా సుందరం,దేవకీ నందనం నందజం సందధే. 3) విష్ణవే జిష్ణవే శంఖినే చక్రిణే,రుక్మిణీ రాగిణే జానకీ జానయేవల్లవీ వల్లభా యార్చితా యాత్మనే,కంసవిధ్వంసినే వంశినే తే నమః. 4) కృష్ణ! గోవింద! హేరామ! నారాయణ!శ్రీపతే! వాసుదేవాజిత! శ్రీనిధే!అచ్యుతానంత! హే మాధవాధోక్షజ!ద్వారకానాయక! ద్రౌపదీరక్షక! 5) రాక్షసక్షోభితః సీతయా శోభితో, దండకారణ్య భూపుణ్యతాకారణఃబీలక్ష్మణే నాన్వితో వానరైః సేవితో,అగస్త్య సంపూజితో రాఘవః పాతుమామ్. 6) దేనుకారిష్ట కానిష్టకృద్ ద్వేషిహా,కేశిహా కంసహృద్వంశికావాదకః పూతనాకోపకః సూరజాఖేలనో,బాలగోపాలకః పాతుమాం సర్వదా. 7) విద్యుదుద్యోతవత్ప్ర స్ఫురద్వాససం,ప్రావృడంభోదవత్ప్రోల్లసద్విగ్రహమ్,వన్యయా మాలయా శోభితోరః స్థలం,లోహితాంఘ్రి ద్వయం వారిజాక్షం భజే. 8) కుంచితైః కుంతలైః భ్రాజమానాననం,రత్నమౌళిం లసత్కుండలం గండయోః హారకేయూకరం కంకణప్రోజ్జ్వలం, కింకిణీమంజులం శ్యామలం తం భజే.ఇతి శ్రీమచ్చంకరాచార్యకృతమచ్యుతాష్టకం సంపూర్ణమ్.

**సమాచార సేకరణ:**
**కె. సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు**



## నూతన వధువరులను ఆశీర్వదించిన సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి



**అమరాపురం, నవంబర్ 03,మనంన్యూస్:** మడకశిర పట్టభంలోని శ్రీ చంద్రమౌలేశ్వర స్వామి సన్నిదానంలో ఆదివారం జరిగిన మడకశిర పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొమ్మయ్యవారి శివ మేన కోడలు శుభ వివాహ ముహూర్తంనకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి హాజరై పలు పోసి, అక్షింతలు వేసి నూతన వధువరులను ఆశీర్వదించారు, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ఆహ్వానం మన్నించి వివాహ వేడుకల్లో పాల్గొన్న పెద్దాయనకు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధగంగమ్మ వైకుంఠ సమారాధనలో పాల్గొన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

**మడకశిర, నవంబర్ 03,మనంన్యూస్:** మడకశిర పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ రవిశంకర్ మాతృమూర్తి సిద్దగంగమ్మ వైకుంఠ సమారాధన కార్యక్రమానికి మాజీ మంత్రి, సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి హాజరై మృతురాలు చిత్రాటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె. సుధాకర్, మండల కన్వీనర్ టీవీఎస్ మంజునాథ్,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





మడకశిర, నవంబర్ 03,మనంన్యూస్: తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులుగా టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రమాణస్వీకారోత్సవం కార్యక్రమానికి మడకశిర మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి హాజరయ్యారు. ఆదివారం ఆయన మనం ప్రతినిధితో ఫోన్లో మాట్లాడారు.జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి పూలబొకేనదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రమాణ స్వీకరోత్సవం కార్యక్రమానికి హాజరైన పాల్గొన గారు. వైసిపి ముఖ్య నాయకులు సజ్జల రామకృష్ణ రెడ్డి,విజయ సాయి రెడ్డి,వైవీ సుబ్బారెడ్డి,తదితరులను మర్యాద పూర్వకంగా కలసి తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించడం జరిగిందన్నారు.ముఖ్యంగా మడకశిర నియోజక వర్గం పార్టీ పరిస్థితులుపట్ల చర్చించినట్లు డాక్టర్ తిప్పేస్వామి వివరించారు.

# గుంతలు లేని రోడ్లే ప్రభుత్వ లక్ష్యం

### కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి నవంబర్ 3 మనంన్యూస్:** గుంతలు లేని రోడ్లే ప్రభుత్వ లక్ష్యంగా మూడు నెలల్లో గుంతలు లేని రోడ్డును తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం కదిరి నుంచి రాయచోటి రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా కొత్తగా తెచ్చిన 4 హిటాచి జెసిబి వాహనాలను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. కదిరి టు రాయచోటి రోడ్డు పనుల్లో భాగంగ కాంట్రాక్టర్ కృష్ణ మోహన్ నాయుడు కొత్తగా తెచ్చిన 4 జేసిబి హిటచి లను గాండ్లపెంట మండలం తాల కాలవ గ్రామంలో జెసిబి వాహనాలను ప్రారంభించి రోడ్డు నిర్మాణ పనులను డిసెంబర్ లోపల పూర్తిచేసి మంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. రహదారులు మరమ్మత్తులు తెదేపా ప్రభుత్వంతోనేసాధ్యమనిమరమ్మతులు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు



# రోడ్ల గుంతలు పూడ్చేందుకు రూ 2కోట్లు మంజూరు

### – అదనంగా రూ 50లక్షలు జంగిల్ క్లియరెన్స్‌కు రూ 30 లక్షలతో ప్రతిపాదనలు – అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహ మూర్తి

**మడకశిర, నవంబర్ 03,మనంన్యూస్:** మడకశిర ఆర్అండ్‌బి దివిజినల్ పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్లలో ఏర్పడ్డ పెద్ద పెద్ద గుంతలను పూడ్చేందుకు ప్రభుత్వం రూ 2కోట్లు నిధులు మంజూరు చేసిందని ఆర్అండ్‌బి అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహమూర్తి తెలిపారు. తమ కార్యాలయంలో విలే కరులతో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని 5మండలాలు పరిధిలో గుంతలు మయమైన రోడ్లు మరమ్మత్తుకు రూ 2కోట్లు మంజూరు కావడంతో నేడో రేపో టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. అదే విదంగా గుంతలు పూడ్చేందు అదనంగా మరో రూ 50లక్షలు, రోడ్డు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ కు రూ 30 లక్షలు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు. అనరాపురం, అగళి మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అదనపు భవనాలు నిర్మాణంనకు పనులు ప్రారంభించనున్నట్లు ఎఇ వివరించారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ప్రత్యేక చొరవతో రోడ్లు అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు నరసింహ మూర్తి తెలిపారు.



## యుటిఎఫ్ స్వర్ణోత్సవ జిల్లా మహాసభల పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి

**పెనుకొండ నవంబర్ 3 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావించి 50 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 10, 2024 ఆదివారం కదిరి జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల నందు జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల పోస్టర్లను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవితమ్మ ఆవిష్కరించారు. అదేవిధంగా యుటిఎఫ్ సత్యసాయి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయచంద్రారెడ్డి, ఎం సుధాకర్ లు ఆదివారం పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాజీలేని పోరాటాలు కొనసాగిస్తూ బాధ్యతలు నెరవేరుస్తూ హక్కులకై పోరాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడుతూ ముఖ్యంగా సమాజం ఇబ్బందికర పరిస్థులున్నప్పుడు సమాజానికి అండగా నిలబడుతూ కరోనా1, కరోనా2 సమయంలో లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రజలకు అండగా ఉండడం ప్రతి సంవత్సరం 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఎస్ఎస్సి మోడల్ పేపర్స్ ను అందించడం అభినందనీయమని, మంత్రి కొనియాడారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల పోరాట పటిమను చూపాలని దానితో పాటు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు యుటిఎఫ్ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయ చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్, గౌరవాధ్యక్షులు కె భూతన్న, సీనియర్ నాయకులు నారాయణస్వామి, జి రమేష్ , రవీంద్రనాథ్, ఉపేంద్ర, ఆది జైనేష్, నరసింహులు, సుదర్శన్, రామాంజినేయులు, గోవిందప్ప, ఆంజనేయులు, లక్ష్మయ్య, అమర్ నారాయణ రెడ్డి , బిళ్ళే రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



## రామినేపల్లిలో ఇంటింటా తెదేపా సభ్యత్వం నమోదు



**రాప్తాడు, నవంబరు 3, మనంన్యూస్:** రాప్తాడు మండలంలోని రామినేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటా హాజరై తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్ శివ, రాము,వాటర్ షెడ్ చైర్మన్ పోతులయ్య, శేఖర్,లక్ష్మన్న మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరపు మురళి ఆదేశాల మేరకు ఇంటింటా హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు

**ఓడి చెరువు, నవంబర్ 03, మనంన్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గం ఓడి చెరువు మండలం దిగువపల్లి గ్రామంలోటిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ బీసీ రాష్ట్ర కార్యదర్శి అంజన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయ సాధన కోసం తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సభ్యత్వ కార్యక్రమాన్ని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశానుసారం సభ్యత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. టిడిపి సభ్యత్వ నమోదు చేయించుకున్న వారికి ఆరు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని తెలియజేశారు రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న పలు సంక్షేమ పథకాలే ఇందుకు నిదర్శనం అన్నారు. ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత నమోదు చేసుకొని వారి కుటుంబ భవిష్యత్తుకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రెండో రోజు గ్రామం నుంచి 40 మంది సభ్యులకు సభ్యత్వ నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, బూత్ కన్వీనర్ రాకేష్, జె ప్రసాద్, వెంకటనారాయణ, జయ్యప్ప,శ్రీనివాసులు, శివ లక్ష్మిపతి, రమణ, క్రిష్టప్ప, గంగరాజు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సర్పంచ్ కుమార్తె ప్రియాంక సీమంతం కార్యక్రమానికి హాజరు..

– మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ, మాలగుండ్ల మల్లికార్జున దంపతులు..



**గోరంట్ల నవంబర్ 3 మనంన్యూస్ :** గోరంట్ల మండలం ఎరయ్యగారిపల్లి గ్రామంలో కమ్మవారిపల్లి పంచాయితీ సర్పంచ్ చాపట్ల మణి, శివశంకర్ రెడ్డి కుమార్తె ప్రియాంక సీమంతం కార్యక్రమం బంధుమిత్రులతో కలిసి విందు భోజనాలతో అట్టహాసంగానిర్వహించారు. ఈ సీమంతం వేడుకలకు మాజీ మంత్రి మాల గుండ్ల శంకర్ నారాయణ మరియు మాలగుండ్ల మల్లికార్జున, సతీమణి మాలగుండ్ల అపర్ణ తో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాల గుండ్ల కుటుంబ సభ్యులు సర్పంచ్ మణి, శివశంకర్ రెడ్డి కుమార్తె ను ఆశీర్వదించి కానుకలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, నాగే నాయక్,ముసల్ రెడ్డి, సర్పంచ్ లు నర్సిరెడ్డి,గంగప్ప, శ్రీరామ్రెడ్డి, వార్డ్ మెంబర్ కోట్లో రంగారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, వాసుదేవ రెడ్డి,సమర, రామిరెడ్డి, వెంకట రంగారెడ్డి, సమర,పాలసముద్రం గోవింద్ రెడ్డి, కరావులపల్లి శంకర్ రెడ్డి తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బాబా సప్లయర్స్ ప్రొప్రైటర్ బుడేన్ సాబ్ భౌతిక దేహానికి నివాళులు

– వైసీపీ మండల,పట్టణ కన్వీనర్లు...



**గోరంట్ల నవంబర్ 03 మనంన్యూస్ :** గోరంట్ల మండల ప్రజల సుపరిచితులు గోరంట్ల ప్రముఖ బాబా సప్లయర్స్ ప్రొప్రైటర్ (యజమాని) బుడేన్ సాబ్ అనారోగ్యంతో ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గోరంట్ల మండల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎస్.వీరనారాయణ రెడ్డి మరియు గోరంట్ల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేదర శంకర మరియు మల్లాపల్లి మాజీ ఎంపీటీసీ గంగిరెడ్డి మృతుడు బుడేన్ సాబ్ ఇంటికి వెళ్ళి బుడేన్ సాబ్ భౌతిక దేహానికి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోరంట్ల మండల ప్రజలకు బుడేన్ సాబ్ సప్లయర్స్ సామాగ్రిని శుభకార్యాలకు ఎవరైనా మరణిస్తే అన్నిటికి అతీతంగా వారు ఎంతో మందికి ఉచితంగా వారి సామాగ్రిని అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారని, వారి సేవలను కొనియాడుతు వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని వారు తెలిపారు.

# నేడే కార్తీక మాసం తొలి సోమవారం

– చిక్కనేశ్వర ఆలయంలో ఘనంగా దీపారాధన – భక్తులు సందర్శించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరు

**కనేకల్ నవంబర్ 3 మనంన్యూస్ :** ప్రతి ఏటా కార్తీక్ మాసం వచ్చిందంటే మహిళలకు ఆ నెల రోజులపాటు పండుగ దినాలే!, ముఖ్యంగా భారతీయ సంస్కృతిలో కార్తీక మాసం ఈశ్వర ఆరాధనకు చాలా ముఖ్యమైన మాసం కావడంతో ఉపవాసం, దానాలు,మాములు రోజులకంటే ఎన్నో రెట్లు ఫలితాన్ని ఇస్తాయని భక్తుల నమ్మకం.కార్తీక మాసంలో చేసే దీపారాధన వల్ల గత జన్మ పాపాలు సైతం తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇక పూర్తి వివరాలకు వెళితే కనేకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీశ్రీశ్రీ చిక్కనేశ్వర స్వామి ఆలయం చాలా పవిత్రమైనది. ఆనాటి కాలంలో చెరువు పనుల్లో ప్రజలు,భక్తులు కష్టపడిన ఫలితానికి మట్టిని ఎవరికి తోచినంత వారు ఒక చోట కుప్పలు చేసుకుంటే వారి కష్ట ఫలితం ఆయన ఆ రూపంలో చూయించేవాడని ఆనాటి పెద్దలు చెప్తున్నారు. అంటే కష్టపడిన వారికి కష్టపడినంత ఫలితం దక్కుతుందని ఆనాటి భక్తుల నమ్మకం. అలాంటి ఆలయంలో శ్రీశ్రీశ్రీ చిక్కనేశ్వర స్వామి (శివుడు )రూపంలో కొలువుదీరారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో పెద్ద ఎత్తున కార్తిక దీపోత్సవాన్ని నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే ఆలయ ధర్మకర్త, గ్రామ పెద్దలు, భక్తులు, నేతృత్వంలో సోమవారం కార్తీక మొదటి సోమవారం సందర్భంగా ఘనంగా కార్తీక దీపోత్సవ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పాల్తూరు మఠం శ్రీశ్రీ 108 ష..బ్ర. శ్రీ చెన్న వీర శివాచార్య స్వామి సాయంత్రం 6 గంటలకు దీపారాధన ప్రారంభోత్సవం, ప్రవచనము( ఉపన్యాసము) నిర్వహించబడును. కావున మం దలంలోని భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున సం దర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని ఆలయ ధర్మకర్త, పెద్దలు కోరారు.

## ప్రోటోకాల్ పాటించలేదని ఎంపీ వర్గీయులు ఆందోళన..

**రొద్దం నవంబర్ 3 మనంన్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, నందమూరి తారక రామారావు విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమానికి ప్రోటోకాల్ అనుసరించి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారధిని ఆహ్వానించలేదని ఎంపీ వర్గీయులు కొంతమంది ఆదివారం పోలీసులతో వాగ్వాదానికి దిగారు .స్థానిక ఎస్సై నాగేంద్ర వారిని ఎంత నచ్చచెప్పి నప్పటికీ వినకపోవడంతో స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచి కత్తుపై విడుదల చేశారు .ఈ కార్యక్రమంలో మరవపల్లి చిన్నయ్య ,సత్య శేఖర్ ,హరి ,కదిరప్ప ,పవన్ తదితరులు పాల్గొన్నారు .



## డివిజన్ రెవిన్యూ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవం

– అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీనివాసమూర్తి – అసోసియేట్ ప్రెసిడెంట్గా రజాక్ వలి



**అనంతపురం రూరల్, నవంబర్ 03, మనంన్యూస్ :** నగరంలోని స్థానిక కృష్ణ కళామందిర్లో అనంత పురం డివిజన్ రెవెన్యూ అసోసియేషన్ 2024-27 కాల పరిమితికి ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికలలో అనంతపురం డివిజన్ అసోసి యేషన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంత పురం డివిజన్ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీనివాసమూర్తి, అసోసియేట్ ప్రెసిడెంట్ రజాక్ వలి, సెక్రటరీ పి.నారాయణస్వామి, ట్రెజరర్ ఏ.మంజునాథ్, వైస్ ప్రెసిడెంట్లుగా సూర్య ప్రతాప్, బాలమ్మ, కరుణాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సందీప్ కృష్ణ, జాయింట్ సెక్రటరీలు దివాకర్రెడ్డి, నాగేంద్ర, శ్రీనాథ్లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా శింగనమల తహసిల్దార్ బ్రహ్మయ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. అనంతపురం డివిజన్ పరిధిలో పనిచేస్తున్న రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ పోరాడుతుందని, ఉద్యోగులకు అండగా ఉంటుందని వారు తెలియజేశారు.

## చలో విజయవాడ విజయవంతం చేయండి

– ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు.ఎన్ లక్ష్మీనారాయణ

**పుట్టపర్తి నవంబర్ 03 మనంన్యూస్ :** ఈనెల ఐదున విజయవాడలో చేపట్ట నున్న ఏపీ ఎమ్మార్పీఎస్ దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధుల సదస్సును జయప్రదం చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్య క్షులు ఎన్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయన ఆదివారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11వ వార్షికోత్సవ మహాసభను విజయ వంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య పాల్గొన నున్నారని విజయవాడలోని హనుమంతరావు గ్రంథాలయంలో ఈసదస్సునిర్వహించనున్నట్లు తెలిపా రు.ఈ సందర్భంగా ఎన్నో పోరాటాల ఫలితంతోసాధించుకున్నఎబిసిడి వర్గీ కరణ,మాదిగలఐక్యత,వారిపై జరు గుతున్నదాడులు, తదితర అంశాలపై చర్చ జరుగు తుందని కావున దీనికి జిల్లాలోనిఏపీఎంఆర్పిఎస్ నాయ కులు తప్పక హాజరు కావాలని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులతో పాటు ఇతర రాష్ట్రాల నాయకులు సైతం హాజరు కానున్నారని, కావున శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ,జిల్లా, మండల నాయకులుమహిళనాయకులు హాజ రుకావాలనిఆయన కోరారు. శ్రీ సత్య సాయిజిల్లా నుండి బయలు దేరుటకు సిద్ధంగాఉన్నామని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు,అభిమానులు,జిల్లా అ ధ్యక్షుడు ఆధ్వర్యంలో వెళ్లడానికి ఆహ్వానిస్తున్నామనితెలిపారు. విజయ వాడకు తరలి వచ్చి రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరారు.





## నిండు నూరేళ్లు హాయిగా జీవించండి

పలు వివాహక వేడుకల్లో నూతన దంపతులను ఆశీర్వదించిన వాల్మీకి అధ్యక్షులు

**రాయదుర్గం నవంబర్ 3 మనంన్యూస్ :** మూడుముళ్ల బంధం తో ఒక్కటైనా మీ నూతన జీవిత దాంపత్యం నిండు నూరేళ్లహాయిగా ఆ దేవుడు ఆశీస్సులతో అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో హాయిగా జీవించాలని వివాహ వేడుకల్లో నూతన దంపతులను ఆశీర్వదించిన రాయదుర్గం నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండికిష్టప్ప.రవీంద్రనాథ్ రెడ్డి, వేమారెడ్డి ల ఆహ్వానం మేరకు ఆదివారం రాయదుర్గం పట్టణంలోని నేషనల్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన రూపాంబిక, నవీన్ కుమార్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం యాదవుల సరోజ ఆహ్వానం మేరకు పట్టణములోని చిందనూరు ఫంక్షన్ హాల్ లో జరిగిన అశ్విని, అనిల్ కుమార్ ల వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులకు తన సుభాసిస్సులు అందించారు. ఎలాంటి పొర పొచ్చలు లేకుండా మీ వివాహ బంధం సౌఖ్యంగా ఉండాలని సుఖంగా జీవించాలని ఆయన వధూవరులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, మిత్రుడు గొల్లనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

